27-04-2025
ఆదివారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 214 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

ఏడున్నర దశాబ్దాల స్వతంత్ర భారత చరిత్రలో వేల రాజకీయ పార్టీలు ఉనికిలోకి వచ్చాయి. అందులో అనేకం మఖలో పుట్టి పుబ్బలో మాయమయ్యాయి. కొన్ని మాత్రమే సుదీర్ఘకాలం ప్రజాక్షేత్రంలో మనగలిగినయి. రాష్ట్ర సాధన కోసమే ఒక రాజకీయపార్టీని స్థాపించి.. పద్నాలుగేండ్లు ప్రజా ఉద్యమాన్ని ముందుండి నడిపి.. తన ప్రాణాలే పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించి.. స్వరాష్ట్రంలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన అనితర సాధ్యమైన చరిత్ర కేసీఆర్ సొంతం! ఆయన మానసపుత్రిక తెలంగాణ రాష్ట్ర సమితి.. ప్రస్తుత BRS.. 25 ఏళ్ల పండుగ జరుపుకొంటోంది. ఎల్కతుర్తి వేదికగా జరిగే చరిత్రాత్మక రజతోత్సవ సభలో.. గులాబీ దళపతి కేసీఆర్ చేసే మహాగర్జన కోసం.. యావత్ తెలంగాణ సమాజంతోబాటు దేశమంతా ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.కోట్ల మంది ఆవేశాన్ని దాచుకున్న ఒకే ఒక గుండె అది..! ఆటుపోట్లకు ఎదురు నిలిచిన తెగువ KCR సొంతం!!




2 లో

# గులాబీ పార్టీ రజతోత్సవం 25 ఏళ్ల ప్రస్థానంలో ఎత్తు, పల్లాలు

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 26**

ఏడున్నర దశాబ్దాల స్వతంత్ర భారత చరిత్రలో వేల రాజకీయ పార్టీలు ఉనికిలోకి వచ్చాయి. అందులో అనేకం మఖలో పుట్టి పుబ్బలో మాయమయ్యాయి. కొన్ని మాత్రమే సుదీర్ఘకాలం ప్రజాక్షేత్రంలో మనగలిగినయి. రాష్ట్ర సాధన కోసమే ఒక రాజకీయపార్టీని స్థాపించి..పద్నాలుగేండ్లు ప్రజా ఉద్యమాన్ని ముందుండి నడిపి.. తన ప్రాణాలే పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించి.. స్వరాష్ట్రంలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన అనితర సాధ్యమైన చరిత్ర కేసీఆర్ సొంతం! ఆయన మానసపుత్రిక తెలంగాణ రాష్ట్ర సమితి.. ప్రస్తుత BRS.. 25 ఏళ్ల పండుగ జరుపుకొంటోంది. ఎల్కతుర్తి వేదికగా జరిగే చరిత్రాత్మక రజతోత్సవ సభలో..గులాబీ దళపతి కేసీఆర్ చేసే మహాగర్జన కోసం.. యావత్ తెలంగాణ సమాజంతోబాటు దేశమంతా ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.కోట్ల మంది ఆవేశాన్ని దాచుకున్న ఒకే ఒక గుండె అది..! ఆటుపోట్లకు ఎదురు నిలిచిన తెగువ KCR సొంతం!! ఎంత సహనం.. ఎంత నమ్మకం.. ఎంత రాజసం..! తెలంగాణ తల్లికి రూపాన్ని.. బంగారు తెలంగాణకు స్వరూపాన్ని ఇచ్చిన ధీరోదాత్తుడు కేసీఆర్!!ఆనాటి జలదృశ్యం నుంచి నేటి జన దృశ్యం వరకు.. అస్తిత్వ పోరాటం నుంచి.. అధికార పీఠం వరకు.. అధికార పీఠం నుంచి..ప్రజా హృదయ సింహాసనం వరకు దాకా..కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ చరిత్ర గతినే మార్చివేసింది. త్యాగాల పునాదుల మీద బీఆర్ఎస్ ఆవిర్భవించింది. తెలంగాణ సాధనే ధ్యేయంగా..కేసీఆర్ ఎత్తిన ఆ గులాబీ జెండా..25 ఏళ్లుగా తెలంగాణ ప్రజలకు అండాదండగా.. జయకేతనమై రెపరెపలాడుతోంది. ఉద్యమ పార్టీ నుంచి పక్కా పొలిటికల్ పార్టీగా మారి.. తెలంగాణను అభివృద్ధికి చిరునామాగా మార్చింది.. ఇంకా చెప్పాలంటే.. తెలంగాణ ప్రజల ఇంటి పార్టీగా.. చెక్కుచెదరని అభిమానాన్ని సాధించి.. బీఆర్ఎస్ చిరకీర్తిని సొంతం చేసుకుంది.తెలంగాణ ప్రజలు తమను తాము పరిపాలించుకోవాలనే ఆకాంక్షకు రాజకీయ వ్యక్తీకరణగా తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. వలస వాదం సుడిగాలిలో తెలంగాణ అస్తిత్వ స్పృహను కాపాడుకుంటూ.. విజయ పతాకం

# అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం

- భారత్ సమ్మిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**జయభేరి, హైదరాబాద్:**

భారత్ సమ్మిట్ లో ప్రసంగించడం గర్వంగా భావిస్తున్నా. తెలంగాణకు ఎంతో గొప్ప చరిత్రతో పాటు ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం నాడు అయన భారత్ సమ్మిట్ లో మాట్లాడారు. రేవంత్ మాట్లాడుతూ గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాగంగా ఉన్న తెలంగాణ, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో దశాబ్దాలపాటు పోరాడింది. విద్యార్థులు, కార్మిక సంఘాలు, రైతులు, మహిళలు ఉద్యమానికి నాయకత్వం వహించారు. వారి పోరాటం వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా గత పదేళ్లుగా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. తమ ఆకాంక్షల సాధన కోసం ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యంగా విద్యార్థులు, యువత, రైతులు, మహిళలు, అణగారిన కులాల ఆకాంక్షలు నెరవేర్చడం మా కర్తవ్యమని అన్నారు. భారతదేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను మేం ప్రారంభించాం.

...మిగతాది 2 లో

# యువతకు ఉపాధి అవకాశాల వృద్ధికి ప్రభుత్వ కృషి



- యువజనులకు కని విని ఎరగని అవకాశాలకు ఇదే తరుణం
- 15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ
- రిక్రూట్లకు 51 వేల పైచిలుకు నియామక పత్రాలు పంపిణీ

...మిగతాది 2 లో

# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్



2 లో

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 26:**

మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర బలగాలు చేపట్టిన కూంబింగ్ ఆపరేషన్ ఐదో రోజుకు చేరింది. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న కర్రెగుట్టలో జరిగిన ఎన్‌కౌంటర్ లో భారీగా మావోయిస్టులు మృతిచెందారు. కర్రెగుట్టలో భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా కేంద్ర పారామిలిటరీ బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో ఇదివరకే ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్టు సమాచారం

# యువత రాజకీయాల్లోకి రావాలి





**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 26:**

మోడ్రన్ రాజకీయాల్లో యువతరం వస్తేనే మజా ఉంటుందని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో జ యపడ్డారు. పదేళ్ల క్రితం ఉన్న పరిస్థితులు ఇప్పుడు కనిపించడం లేదని అన్నారు. ప్రస్తుతం నడుస్తున్న మోడ్రన్ పాలిటిక్స్‌లోకి యువత వస్తేనే మరింత బాగుంటుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా విపక్షాలు అణిచివేతకు గురి అవుతున్నాయని సభల్లో మాట్లానీయకుండా చేస్తున్నారని అన్నారు. అందుకే వేరే వేదికలను ప్రతిపక్షాలు వెతుక్కోవాల్సి ఉంటుందని తెలిపారు. చాలా సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాటి పరిష్కార మార్గాలను కూడా వారి చూపిస్తున్నారని రాహుల్ చెప్పారు. ఇప్పుడు నాయకులు కూడా ప్రజలు చూపిన బాటలోనే వెళ్లాల్సి వస్తోందని అభిప్రాయపడ్డారు. తాను భారత్ జోడో యాత్ర ప్రారంభించినప్పుడు పెద్దగా ప్రాధాన్యత రాలేదని నడుస్తున్న పది రోజుల్లోనే భారీగా జనం స్పందించడం కనిపించిందని అన్నారు. ప్రజల గురించి

...మిగతాది 2 లో

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం

- మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్
- రైతులకు అండగా ఉంటూ, వారికీ ఆర్థికంగా తొడ్పాటు అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడె మహేష్ కురుమ



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ ఉమ్మడి మండల పరిధిలోని డబిల్ పూర్ కో ఆపరేటివ్ సొసైటీ PACS ఆధ్వర్యంలో కోనాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అగ్రికల్చర్ ఎక్స్ క్యూటివ్ ఆఫీసర్ సుమిత,డబిల్ పూర్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి గార్లతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ గారితో కలిసి పాల్గొన్న మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.ఈ సందర్భంగా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలి,మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్,రుణ మాఫీ,రైతు భరోసా,500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అని అన్నారు.అయినప్పటికీ రైతులకు గిట్టుబాటు కావడం లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ధాన్యం మద్దతు ధర పెంచాలని,కనీసం 3000 వేల రూపాయలు ఉండే విధంగా పెంచాలని డిమాండ్ చేశారు.దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు.అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు.దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు.వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ కో ఆపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్,డబిల్ పూర్ కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు మధు సూదన్,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేగు రాజు కురుమ,దుర్గం శివ శంకర్ ముదిరాజ్,తుంకి భిక్షపతి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడె మహేష్ కురుమ,మేడ్చల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు మధు, బ్రహ్మ రెడ్డి, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ గౌడ్,జార్జ్,సల్ల వెంకటేష్ యాదవ్,సుదర్శన్ రెడ్డి, నరేందర్ సింగ్,దాగ్గిల శంకర్,దేవేందర్ రెడ్డి,డబిల్ పూర్ కో ఆపరేటివ్ సొసైటీ అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు,రైతులు,మహిళా సంఘాలు,స్థానిక ప్రజా ప్రతినిధులు,పుర ప్రముఖులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




మంగురపు విష్ణు ప్రసాద్

## ప్రజల అస్తిత్వ కథల సంపుటి

తన చుట్టూ జీవితాన్ని, ప్రజల కష్టాల్ని, సమస్యల్ని, వాళ్ల దు:ఖాన్ని, వాళ్ల ఆర్తనాదాన్ని ఆశలకు స్పందించి కవిత్వం రాస్తున్న కవి విష్ణు ప్రసాద్. విష్ణు కవిత్వంలో వేదన ఉంది. ఆవేశం ఉంది. అంతకు మించి సమాజం పట్ల గొప్ప స్నేహ ఉంది. ప్రజా సమస్యలనే, పేదల ఇతివృత్తాలనే కథా వస్తువుగా తీసుకునే విష్ణు.. తన కలం నుంచి మరో పదునైన కవిత సంపుటి వచ్చింది. అదే తెగ మురిసే మేక. ఈ సంపుటి ఒకవైపు ప్రజా సమస్యలను లేవనెత్తునే, మరోవైపు పాలకుల బాధ్యతలను గుర్తు చేస్తుంది. ముఖ్యంగా సామాన్యుడి గొంతుకను తట్టిలేపుతుంది. "సంక్షేమం నాటకం/ప్రజాస్వామ్యం బూటకం/ తన పిల్లలను తానే తినే పులే రాజ్యం/పులి శాకాహారి కాదు, రాజ్యం హింస మానదు.. పులి ప్రవచనాలు చెబుతుంటే మేకల గుంపు జేజేల కొడుతోంది" అనే కవితా సూక్తులు ప్రజల బాధలను తెలియజేస్తుంది. విష్ణు ప్రతి కవితలో ఒక కమిట్ మెంట్ ఉంటుంది. నిబద్ధత ఉంటుంది. ప్రజల పక్షపాతిగా స్పందించి, ఆలోచనలకు కవిత్వ రూపం ఇవ్వడంలో విష్ణు ముందుంటాడు. ప్రస్తుత సమాజ పోకడలు, ప్రజల ఆలోచనరీతుల గురించి కళ్లకు కట్టినట్టుగా చూపే 'తెగ మురిసే మేక' కవితా సంపుటి తప్పక చదువాల్సిందే.

**కవిత్వ సంపుటి : తెగ మురిసే మేక, కవి: మంగురపు విష్ణు ప్రసాద్**
**పేజీలు : 99, ధర : 85**

## హయత్నగర్ పరిధి కుంట్లూరులో అగ్నిప్రమాదం

- రంగారెడ్డి జిల్లా... హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి రావి నారాయణరెడ్డి కాలనీలో ఎగసిపడుతున్న మంటలు

**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ భూదాన్ భూమి లో రావి నారాయణ రెడ్డి కాలని లో గత మూడు సంవత్సరాల క్రితం ప్రభుత్వ భూమిలో పేదలు సుమారు ఐదు వేల గుడిసెలు వేసుకున్నాం.. ఎవ్వరో గుర్తు తెలియని వ్యక్తుల చేసిన పనికి సుమారు ఐదు వేల గుడిసెల్లో దాదాపుగా 200 నుండి 300గుడిసెలు మంటలు అంటుబోగానే స్థానికుల సమాచారం మేరకు హయత్నగర్ ఎల్బీనగర్ ఫైర్ స్టేషన్ అధికారులు అప్రమత్తమై ఘటనా స్థలానికి రెండు ఫైర్ ఇంజన్ లను , మూడు వాటర్ ట్యాంక్ లను చేరుకొని మంటలను పూర్తిగా పూర్తిస్థాయిలో వ్యాపించకుండా మంటలను అదుపులోకి తీసుకొచ్చిన ఫైర్ సిబ్బంది.. ఇంకా 3 ఫైర్ ఇంజన్ లు ఘటన స్థలానికి చేరుకుంటాయని , ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని గుడిసెల్లో గ్యాస్ సిలిండర్లు ఉండడం వలన పేలుడు సంభవించిందని అన్నారు. ఈ ప్రభుత్వ భూదాన్ భూమి లో కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టుల చుట్టు, పోలీసుల చుట్టూ తిరుగుతు ఎలాగైనా భూమిని ఆక్రమించు కోవాలని చూస్తున్నారని అన్నారు... ఎవ్వరో గుర్తు తెలియని వ్యక్తులు చేసిన పని వల్ల దాదాపుగా ఐదు వేల మంది కుటుంబాలు రోడ్డున పడ్డారని, అంబేద్కర్ రాజ్యాంగంలో ఇండ్లు లేని పేదలకు , నిరుపేదలకు కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను కలసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.. గుడిసెలు కోల్పోయిన వారికి తక్షణ సహాయం కింద ఐదు లక్షల రూపాయలు, ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేస్తున్నాం..

## సభకు లక్షలాదిగా తరలుదాం.. బహిరంగ సభను విజయవంతం చేద్దాం


**జయభేరి, రేగొండ :**



ఆంధ్రపాలకుల చెర నుండి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేండ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని తనదైన మార్క్ పాలనతో కేసీఆర్ ముందుకు నడిపించారన్నారు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. రేగొండ మండలం తిరుమలగిరి, జూబ్లీనగర్, RGతండా, భాగీర్తిపేట, దుంపిల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రపాలకుల పరిపాలనలో తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాల నుండి తెలంగాణ ప్రజల కష్టాలను నెరవేర్చడం కొరకు ప్రత్యేక తెలంగాణయే శరణ్యం అని కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నీళ్ళు, నిధులు, నియామకాలు మనకే కావాలని తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పుట్టిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ, ఉద్యమనేత కేసీఆర్ నాయకత్వంలో ప్రజలందరిని ఒక్కే తాటిపై నడిపించి అహింసా మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. తెలంగాణ ప్రజలను తన నీడన కాపాడుకున్న జెండా గులాబీ జెండా. కేసీఆర్ తన మార్క్ పాలనలో అభివృద్ధి సంక్షేమ రంగంలో కారు వేగంతో దూసుకెళ్లి అన్నపూర్ణ రాష్ట్రంగా తీర్చిదిద్దారు. పదవుల కోసం పుట్టిన పార్టీ కాదు తెలంగాణ రాష్ట్రం కోసం పుట్టిన పార్టీ ఆవిర్భవించి 27 ఏప్రిల్ 2025 నాటికి 25 సంవత్సరాలు కావస్తున్న తరుణంలో పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఉద్యమ గడ్డ ఓరుగల్లు (ఎల్కతుర్తి) వేదికగా నిర్వహిస్తున్న రజతోత్సవ బహిరంగ సభకు లక్షలాదిగా తరలుదాం బహిరంగ సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

## టెక్నాలజీ విద్యలో విద్యార్థులు ముందుండాలి

- పీర్జాదిగూడలో ఘనంగా ఉప్పల్ టీచర్స్ వెల్ఫేర్ అస్సోసియేషన్ దశాబ్ది ఉత్సవాలు
- పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి




**జయభేరి, మేడిపల్లి, ఏప్రిల్ 26 :**

విద్యార్థులకు ఉపాధ్యాయులు మార్గదర్శకులని, దేశభవిష్యత్తు, నిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉన్నదని, విద్యతోనే దేశం అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉప్పల్ టీచర్స్ వెల్ఫేర్ అస్సోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వ సభ్య సమావేశం & దశాబ్ది ఉత్సవాలలో ముఖ్య అతిధులుగా మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి,ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెక్నాలజీ విద్యా రంగాన్ని మార్చివేసింది, ఇది ఉపాధ్యాయుల పాత్రను కూడా అభివృద్ధి చేసింది. విద్యార్థులను భవిష్యత్ శ్రామిక శక్తికి అనుగుణంగా సిద్ధం చేయడానికి, ఉపాధ్యాయులు సాంకేతికతను పాఠ్యాంశాల్లో సమర్థవంతంగా అనుసంధానించాల్సిన అవసరం ఉంది. ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనాలి, సాంకేతిక వనరులను ఉపయోగించాలి, విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపకల్పన చేయడంద్వారా విద్యార్థులు భవిష్యత్తులో విజయవంతమవుతారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సింగిరెడ్డి పద్మారెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, UTA ప్రధాన కార్యదర్శి ఆకుల వనజ, కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం ధ్వంసం ఘటనలో హిందువులను అరెస్టు చేస్తున్నారు

**జయభేరి, హైదరాబాద్:**

మెదక్ ఎంపీ రఘునందన్ రావు శనివారం నాడు డీజీపీ కార్యాలయంలో డీజీపీ జితేందర్ తో భేటీ అయ్యారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రం లో శివాలయం ధ్వంసం సందర్భం లో పోలీసులు సకాలం లో స్పందించలేదు. మధ్యాహ్నం జరిగితే రాత్రి దాకా స్పందించలేదు. కేవలం హిందువుల మీద 4 ఎఫ్ఐఆర్ లు పెట్టారు. నాలుగు పేర్లు రాసి అదర్స్ అని రాసి బీజేపీ, హిందూ కార్యకర్తలను ఇష్టం వచ్చినట్టు అరెస్ట్ చేస్తున్నారని అన్నారు. పక్కన ఉన్న మదర్సా పిల్లలను కూడా హిందువులే పోలీసులకు అప్పజెప్పారు. ఇప్పటికే 19 మంది జైలు కు పోయారు..ఇంకా అరెస్ట్ చేస్తూనే ఉన్నారు. సిసి కెమెరాలు బాగున్నాయి కమాండ్ కంట్రోల్ ఉంది అన్న పోలీసులు.. రాత్రి దాకా ఎందుకు స్పందించలేదు. అక్కడ మదర్స లో ఉన్న పిల్లలు ఈ దేశం పిల్లలు అని మీ ఎస్పీ చెప్పగలరు. టోపీ పెట్టుకుంటే మనోడు అని కాపాడుతున్నారు. అక్కడ మదర్స లో 12 ఏండ్ల లోపు ఉన్న పిల్లలు హిందూ సమాజం పై ద్వేషం ఎందుకు ? అక్కడ విగ్రహం పగిలిన తర్వాత మదర్స పిల్లలు లోపలికి పోయి వచ్చిన వీడియోలు ఎందుకు బయటకు రావని అన్నారు. రామాలయం జాగా లో మదర్స ఎట్లా వచ్చింది కలెక్టర్ గారు. ఆ మదర్స లో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళో చెప్పండి. శివ నగర్ లో, సదాశివ పేట లో మదర్స లో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళు.



## కోటి 99 లక్షల రూపాయలతో అభివృద్ధి చేస్తున్న ఉమెన్స్ థీమ్ పార్క్ పనులు ప్రారంభం

- స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

**జయభేరి, బి.యన్ రెడ్డి నగర్ :**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్, NGO'S కాలనీ లో (1,99,000,00) కోటి 99 లక్షల రూపాయలతో మంజూరైన WOMEN'S THEME PARK పనులు ప్రారంభించడంతో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ విభాగం DE దామోదర్ రావు, జలమండలి DGM రాజగోపాల్ తో కలిసి పరిరక్షించడం జరిగింది. అనంతరం కాలనీ లోని పలు సమస్యలు పరిష్కరించడానికి సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఉమెన్స్ థీమ్ పార్క్ 1 కోటి 99 లక్షలు రూపాయల నిధులతో పార్కు అభివృద్ధి చేయడం చాలా సంతోషకరమని మరియు వీలైనంత త్వరగా పార్క్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం AE రాజ్ కుమార్, జలమండలి మేనేజర్ భవ్యారెడ్డి, కాలనీ సభ్యులు వర్ధిని, వాణి, సుమ, శర్మ మరియు డివిజన్ పార్టీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం డివిజన్ కార్యదర్శి సురేష్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## జై భాపు, జై భీమ్, జై సంవిదాన్




**జయభేరి, ఇబ్రహీంపట్నం :**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలో జై భాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి. అలాగే ఇబ్రహీంపట్నం ప్రోగ్రాం ఇన్చార్జి రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. అబ్దుల్లాపూర్ మిట్ మండలము చౌరస్తా నుండి Dr.బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్. భాస్కర్ చారి మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బింగి దాసు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెదిరే సికెందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, ముత్యాల రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ సిద్దంకి కృష్ణారెడ్డి, స్థానిక మండల పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ వెంకటేష్, మాజీ సర్పంచ్ ఏళ్ల బాల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ గౌస్ పాషా, భాస్కర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉగ్రవాదులు దాడి హేయమైన చర్య

- బీఆర్ఎస్ నాయకులు కాటపల్లి రాంచంద్రారెడ్డి
- లక్ష్మీ నగర్ కాలనీ (హుడా) వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ




**జయభేరి, మేడిపల్లి, ఏప్రిల్ 26 :**

పహల్గాంలో యాత్రికులపై మూకుమ్మడిగా ఉగ్రవాదులు దాడి చేసి అమానీయంగా ప్రజలను చంపడం హేయమైన చర్య అని, ప్రత్యేకంగా హిందువులను లక్ష్యంగా పెట్టుకొని దాడి చేసి చంపడం దారుణమైన విషయమని బీఅర్ఎస్ నాయకులు,మాజీవార్డు సభ్యులు కాటపల్లి రాంచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీ (హుడా) వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 7వ డివిజన్ వాసులు ఎన్టీఆర్ విగ్రహం నుంచి లక్ష్మీ నగర్ కాలనీ వరకు ఉగ్రదాడులను ఖండిస్తూ కొవ్వొత్తులతో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రదాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జయరాములు, కాటపల్లి సత్యంరెడ్డి, అమర్ లింగారెడ్డి, లక్ష్మీనారాయణ, రవీందర్ రెడ్డి, రాజాగౌడ్, నవీన్ రెడ్డి, రామకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుందర్, రాంరెడ్డి, కిరణ్ కుమార్, బ్రహ్మ రెడ్డి, రజిత, లక్ష్మి నగర్ కాలనీ, గాయత్రి నగర్ వెంకటేశ్వర కాలనీ, గాయత్రి నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై దాడి హేయమైన చర్య

- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలి




**జయభేరి, మేడిపల్లి, ఏప్రిల్ 26 :**

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో దేశానికి అండగా నిలుస్తామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ అశోక్ పేర్కొన్నారు. కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన క్రూరమైన ఉగ్రదాడి ప్రజలందరిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ భయంకరమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పహల్గాం అమాయక పౌరులపై ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉప్పల్ బస్ డిపో ముందు డాక్టర్లు ప్లకార్డులు చేతబూని ఉగ్రవాదం నశించాలి, శాంతిని కాపాడాలి, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున నినదించారు. కొవ్వొత్తులు వెలిగించి బాధితులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ బ్రాంచ్ ప్రదాన కార్యదర్శి డాక్టర్ వి .శ్రీనివాస్, కోశాదికారి డాక్టర్ బి.సౌజన్య రెడ్డిలతో పాటు పరిసర ప్రాంతంలోని డాక్టర్లు, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి



## వైభవంగా శని త్రయోదశి మహోత్సవం

జయభేరి, వర్గల్, ఏప్రిల్ 26 :

వర్గల్ క్షేత్రంలో.. వైభవంగా శనిత్రయోదశి మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు శ్రీ శనైశ్చరుడికి తైలాభిషేకం చేసి మహోత్సవానికి అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా కుంభం, మీనం, మేషం, ధనుస్సు, సింహ రాశుల వారు క్షేత్రానికి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి తైలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.




## ఉగ్రవాదుల దాడికి నిరసనగా క్యాండిల్ ర్యాలీ



జయభేరి, వర్గల్, ఏప్రిల్ 26 :

పహల్గామ్ పర్యాటకులపై ఉగ్రవాదుల అమానుష్య దాడికి వ్యతిరేకంగా వర్గల్ మండలం నెంటూర్ గ్రామంలో క్యాండీల్ ర్యాలీ నిర్వహించారు.ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన మృతులను స్మరించుకొని కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘన నివాళులు అర్పించారు. మానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదు, ఉగ్రవాదాన్ని ఈ ప్రపంచంలో ఉండకుండ నియంత్రించాల్సిన బాధ్యత ప్రపంచంలోనీ" ప్రతి ఒక్కరిపై ఉందని, ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం వారిని ఆదుకోవాలని, ఉగ్రవాదులు మళ్లీ ఇలాంటి దాడులు చేయకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టలని, ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు కేంద్ర ప్రభుత్వం తగిన బుద్ధి చెప్తాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు యువకులు గ్రామ ప్రజలు, హైందవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## జాడకు లేని మిషన్ భగీరథ నీళ్లు



జయభేరి, పీ ఏ పల్లి :

గత వారం రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు లేక గ్రామాలలో జనాలు తల్లడిల్లి పోతున్న జనాలు వేసవి కాల సమయం అయినందున జనాలు మంచి నీరు లేక అలమటిస్తున్నారు. గత ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు వచ్చినా ఏ కాలము అయినా నీరుకు ఇబ్బంది లేకుండా ఎడతెరుపు లేకుండా మిషన్ భగీరథ నీళ్లు ఇండ్లలోకి వచ్చేవి అని జనాలు మొరపెట్టుకుంటున్నారు. ఒక్కరోజు నీళ్లు వస్తే మళ్ళీ వారం రోజులు నీళ్లు వచ్చే ప్రసక్తే లేదన్నట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారని, ఇప్పుడు నీళ్లు ఒక్క బిందె పట్టుకుందమంటే వచ్చే పరిస్థితి కనబడలేదు దీనికి కారకులు ఎవరు దీన్ని పట్టించుకునే నాధుడు లేడా అని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీళ్ల పంపిణీ విషయంలో ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా చూడాలని, అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇదంతా జరుగుతుందని, మిషన్ భగీరథ నీళ్ల సౌకర్యం తెలంగాణకు అమృతం లాంటిదని పీ ఏ పల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎలుగూరి వల్లపురెడ్డి అన్నారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి ఇలాంటి నిర్లక్ష్య ధోరణి ఇంకోసారి జరగకుండా చూడాలని అధికారులను కోరారు.

## సభను విజయవంతం చేయాలి



జయభేరి, డిండి :

నేడు వరంగల్ (ఎల్కతుర్తి) లో జరగబోయే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని వావిల్ కోల్(వద్దరిగుడం) బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు తెలియజేసినారు. పార్టీ శ్రేణులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని తెలియజేసినారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మాయమాటలు చెప్పి కాలం వెళ్లబుచ్చుతున్నారు తప్ప ఒక పని చేయడం లేదని తెలియజేసినారు. కాంగ్రెస్ నాయకులు ముత్యాలు మాట్లాడుతూ వనరులను దోచుకుంటూ తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీస్తున్నారు అని మండిపడ్డారు. కెసిఆర్ 10 ఏళ్ల పాలల్లో సంక్షేమ అభివృద్ధి చెందిందని తెలంగాణ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు రజతోత్సవ సభకు డిండి మండలం నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని తెలియజేసినారు.

# రైతు సంక్షేమానికి.. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- గజ్వేల్ డివిజన్ కు 14 రోటోవేటర్లు మంజూరి
- 50 శాతం సబ్సిడీపై మహిళా రైతులకు పంపిణీ
- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు నర్సారెడ్డి,
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి



జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 26 :

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట వేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ లతో కలిసి మండల పరిధిలోని 9 మంది మహిళా రైతులకు రోటోవేటర్లు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో 14 రోటోవేటర్లు మంజూరి కాగా, వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీ అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా రైతులను ప్రోత్సహించే క్రమంలో ప్రత్యేక దృష్టి సారించి ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉత్పాదకతను పెంచడానికి వ్యవసాయ యంత్రాల ప్రాముఖ్యత ఎంతో ఉంటుండగా, ఈ అవకాశాన్నీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అయితే వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ కూలీల కొరత అధిగమించడం, అధిక దిగుబడులు సాధించడం లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుండగా, రబీ సీజన్ దృష్టిలో పెట్టుకొని అవసరమైన ప్రతిచోట వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అక్కారం యాదగిరి, నాయకులు సుఖేందర్ రెడ్డి, జగదేవపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్, రేగోండ గౌడ్, జహీర్, ఎక్బల్, రమేష్ గౌడ్, శివారెడ్డి, పూడేం శ్రీనివాస్ రెడ్డి, నేత నాగరాజు, శ్రీగిరిపల్లి కుమార్, దప్పు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్ర దాడినికి నిరసనగా భారీ ర్యాలీ




జయభేరి, మేడ్చల్ :

జమ్మూ కాశ్మీర్ లో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది పర్యాటకులను పొట్టనబెట్టుకున్న తీవ్రవాదుల దుశ్చర్యను నిరసిస్తూ మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డ్ పరిధిలోని కిష్టాపూర్ లో శనివారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు మాట్లాడుతూ పహల్గాంలోని బైసరన్ ప్రాంతంలో ముష్కరుల ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి దేశ పౌరులందరూ నివాళులు అర్పిస్తూ మృతి చెందిన వారి కుటుంబాలకు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇంతటి దారుణానికి పాల్పడిన కిరాతకులను పట్టుకుని కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు. పహల్గాం దాడికి పాల్పడిన వారిని పట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాద సంస్థలను ప్రభుత్వం గుర్తించి అంతమొందించాలని విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజలందరం ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దారుణమైన నేరాలకు పాల్పడుతున్న ముష్కరులు దేశానికి శత్రువులన్నారు. ఈ దుఃఖ సమయంలో ఉగ్రవాద, ఛాందసవాద శక్తులకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ కాశ్మీర్ ప్రజలకు బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూడూర్ పి ఏ సి ఎస్ డైరెక్టర్ వేముల సత్యనారాయణ రెడ్డి, నాయకులు పరుశురాం, రాజు, రామచంద్రారెడ్డి, సత్యనారాయణ చారి, దగ్గు భాస్కర్, అర్జున్, మధుసూదన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి బుచ్చి రాములు, మంత్రి కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, హనుమండ్లు, కృష్ణ, అక్బర్, అరవింద్, కిష్టాపూర్ గ్రామవాసులు, స్థానిక బిజెపి నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్జి కి వీడ్కోలు తెలుపుతున్న న్యాయవాదులు



జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 26 :

స్థానిక అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ గజ్వేల్ శ్రీమతి బి ప్రియాంక సికింద్రాబాద్ కోర్టుకు బదిలీ అయిన సందర్భంగా బార్ అసోసియేషన్ గజ్వేల్ అధ్యక్షులు శ్రీ చెన్ రాజ్ పాండరి వీడ్కోలు సమావేశం బార్ అసోసియేషన్ లో ఏర్పాటు చేసి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి బి.ప్రియాంక బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ చెన్ రాజ్ పండరితో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ఘనంగా శాలువతో మెమోంటోతో సత్కరించారు.

ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ.. రెండున్నర సంవత్సరాల కాలం పాటు గజ్వేల్ కోర్టులో విధులు నిర్వహించి అందరికీ కక్షిదారులకు, న్యాయవాదులకు అందరికీ ఎవరికి ఇబ్బంది కలగకుండా అన్ని విధాల అందరికీ తనవంతు బాధ్యతలను నిర్వర్తించానని పేర్కొన్నారు. అదేవిధంగా బార్ అధ్యక్షుడు చెన్ రాజ్ పాండరి మాట్లాడుతూ శ్రీమతి బి ప్రియాంక గారు రెండున్నర సంవత్సరాల పాటు గజ్వేల్ కోర్టులో విధులు నిర్వర్తించారు ఎవరికీ ఇబ్బంది కలగకుండా అందరికీ సమన్యాయం చేసే చేకూర్చారు, అదేవిధంగా గజ్వేల్ నియోజకవర్గం లో అన్ని ప్రాంతాలలో, పాఠశాలల్లో, కలశాలల్లో కూడా న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సులు నిర్వర్తించారని గుర్తుచేశారు.ఇక ముందు గజ్వేల్ సివిల్ జడ్జ్ ప్రియాంక గారు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



జయభేరి, కొండమల్లేపల్లి :

కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో 2007, 2008 విద్యా సంవత్సరానికి చెందిన కొండమల్లేపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు శనివారం వ రోజు కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల కె ఆర్ కె ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందోత్సాహాల నడుమ ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకోవడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన, ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన మృతులకు నివాళులర్పించి, మౌనం పాటించి జాతీయ గీతాలపనతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే విద్యను బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నిజమైన ఆనందం కలుగుతుందని,ఇదే స్ఫూర్తితో సమాజంలో పలు రకాల సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పల్లా వెంకట్ రెడ్డి ఉపాధ్యాయులు దామెర మురళి,వనం చంద్రమౌళి, జల్దా జయరాములు, వెంకటేశ్వర్లు,బాల్ రెడ్డి,వెంకట్ నారాయణ, చంద్రయ్య,రేపాల శ్రీనివాస్,విద్యార్థినీ విద్యార్థులు సైదులు, నర్సింహ నారాయణమ్మ, రేఖ, అంజనేయులు(వెలుగు రిపోర్టర్), వెంకటేష్, ఇసాక్, రామకృష్ణ మహేష్, సాలయ్య, మమత సుజాత, రవిన్, తిరుమల్ నాథ్, నవీంద్ర చారి, శివ, తదితరులు పాల్గొన్నారు.




## ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకలించి వేయాలి

- పాల్గామ్ లో ఉగ్రమూకల దాడిలో అశువులు బాసిన అమరులకు ఘన నివాళి
- కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

జయభేరి, కొండమల్లేపల్లి :

ఇటీవల కాశ్మీర్లోని పహాల్గంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా ఉగ్రమూకల దాడిలో ఆశువులు బాసిన అమరులకు నివాళులర్పిస్తూ కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ,ప్రెస్ క్లబ్ కొండమల్లేపల్లి ఆధ్వర్యంలో శాంతిరాలిని శనివారం భారీగా నిర్వహించారు. కొండమల్లేపల్లి పట్టణ యువత, ప్రజలు ర్యాలీలో పాల్గొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించి వేయాలని, పాకిస్తాన్ కవ్వింపు చర్యలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని సూచించారు. కాశ్మీర్లోని పహాల్గంలో అమాయకులైన టూరిస్టులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను అత్యంత కిరాతకంగా చంపాలని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో అనేక కులాలు మతాలు కలిసి మెలిసి అన్నదమ్ముల వలె ఉంటున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. టూరిస్టులను మతాలు తెలుసుకొని హిందువులనే టార్గెట్ చేసి చంపడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక చౌరస్తాలో అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, కూన భానుచందర్, జితేందర్ యాదవ్, నాగార్జున రెడ్డి, మంజుల, సరస్వతి, వెంకటేష్, రవికుమార్, రమేష్, భూతరాజు సైదులు, రామకృష్ణ, భరత్, నెల్లికంటి గోపి, శ్రీనివాస్, వింజమూరు సత్యనారాయణ, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్

- బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ.



జయభేరి, దేవరకొండ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంక్షేమ సంఘం పట్ల చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును చాకుగా చూపించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు మొండి చేయి చూపితే ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. అవసరమైతే సుప్రీంకోర్టులో రివ్వు పిటిషన్ వేసి వాదనలు వినిపించాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. నామినేటె రాజకీయ పార్టీల పదవులలో 50శాతం బీసీలకు ఇవ్వాలని బీసీలకు అన్యాయం చేయకుండా తెలంగాణ ప్రభుత్వమే న్యాయం చేస్తారని పూర్తి నమ్మకం విశ్వాసంతో ఉన్నాము అని తెలియజేసినారు.



# ఎకనామిక్ క్లాస్‌లో రజనీకాంత్.. కేరింతలు కొట్టిన అభిమానులు..

సౌత్ సూపర్ స్టార్ రజనీకాంత్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. సినిమాల్లో స్టయిలిస్ లుక్‌లో కనిపించే ఆయన.. మిగతా సమయాల్లో ఎక్కడికి వెళ్లినా వాటికి దూరంగా ఉంటూ.. రియల్ గెటప్‌లోనే కనిపిస్తారు. తాజాగా రజనీకి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. రజనీకాంత్ విమానం ఎకానమీ క్లాస్‌లో ప్రయాణించగా.. ఆయనను చూసిన ఉత్సాహంలో అభిమానులు ఈలలు, కేకలు వేశారు. ఇండిగో విమానం ఎకానమీ క్లాస్‌లోకి రాగానే ప్రయాణికులు ఫొటోలు, వీడియోలు తీస్తూ పలువురు తలైవా అంటూ పిలవడం కనిపించింది. రజనీ సైతం నవ్వుతూ అభిమానులకు అభివాదం చేశారు. ఆ తర్వాత విమానం సిబ్బంది చూపించిన సీటులోకి వెళ్లి కూర్చోవడం కనిపించింది. ఈ వీడియోను చూసిన పలువురు భారీ ఆదరణతో విమానాన్ని థియేటర్‌గా మార్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ మార్చేశారని.. ఆయనను చూసేందుకు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసే వారి కల.. ఒకే ప్రయాణంలో సడెన్ గా వస్తుందని ఏ మాత్రం ఊహించలేదని పలువురు వీడియోను షేర్ చేస్తూ కామెంట్ చేశారు.

# 'హిట్' దర్శకుడితో క్రైమ్ థ్రిల్లర్?



అగ్ర హీరో అక్కినేని నాగార్జున ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ', ధనుష్ 'కుబేరా' సినిమాల్లో ప్రత్యేక పాత్రలు చేస్తున్నారు. ఆ సినిమాలు త్వరలో విడుదల కానున్నాయి. 'నా సామిరంగ' తర్వాత సోలో హీరోగా ఆయన నుంచి సినిమా రాలేదు. దాంతో సోలో హీరోగా ఆయన నటించే సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నాగ్ కూడా గత కొన్ని నెలలుగా కథలు వినే పనిలోనే ఉన్నారట. చాలామంది దర్శకులు ఆయనకి కథలు వినిపించారట. వారిలో దర్శకుడు శైలేష్ కొలను చెప్పిన కథకు నాగ్ లాక్ అయ్యారని ఫిల్మ్ వర్గాల సమాచారం. బీహార్‌లో జరిగిన ఓ హత్య ఘటన ఆధారంగా శైలేష్‌రాసుకున్న క్రైమ్ థ్రిల్లర్ ఇదని తెలుస్తున్నది. ఈ కథ నాగార్జునకు బాగా నచ్చిందట. ఆయన పాత్రను శైలేష్ చాలా శక్తిమంతంగా డిజైన్ చేశారని సమాచారం. ప్రస్తుతం శైలేష్ 'హిట్ 3' ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఈ హడావిడి తగ్గాక నాగ్ సినిమా స్క్రిప్ట్ వర్క్ మొదలుపెడతారని తెలుస్తున్నది.

# రిలేషన్ షిప్ లో ఉన్న భాగ్యశ్రీ..



యంగ్ హీరో రామ్ ప్రేమలో ఉన్నారు. ఓ హ్యాపెనింగ్ బ్యూటీతో డేటింగ్ చేస్తున్నారా...? కలిసి నటిస్తున్న సినిమా ఇంకా రిలీజ్ కాముందే ఏడడుగులు నడిచేందుకు రెడి అయిపోయారు? కొద్ది రోజులుగా టాలీవుడ్‌లో ఇదే ట్రెండింగ్ టాపిక్. అయితే విషయంలో ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు ఆ హీరోయిన్. ఇంతకీ ఎవరా బ్యూటీ..? ఏం క్లారిటీ ఇచ్చారు..? ఈస్టోరీలో చూద్దాం. డబుల్ ఇస్మార్ట్ డిజాస్టర్ తరువాత రూట్ మార్చిన రామ్ పోతినేని రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో భాగ్యశ్రీ బోర్సేతో స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ఇప్పటికే మేజర్ పార్ట్ షూటింగ్ పూర్తయ్యింది. అయితే సినిమా విషయం పక్కన పెడితే. షూటింగ్ టైమ్‌లో రామ్, భాగ్యశ్రీ ప్రేమలో పడ్డారన్న వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. రీసెంట్‌గా భాగ్యశ్రీ షేర్ చేసిన సెల్ఫీ రామ్ ఇంట్లో తీసిందే అన్న ప్రచారం కూడా జరగటంతో డేటింగ్ రూమర్స్ మరింతగా వైరల్ అయ్యాయి. ఈ విషయం మీద డైరెక్ట్‌గా స్పందించకపోయినా.. తాను సింగిలే అన్న విషయంలో క్లారిటీ ఇచ్చారు హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే. రీసెంట్‌గా సోషల్ మీడియా చాట్ సెషన్‌లో పాల్గొన్న భాగ్యశ్రీని, చేతికి ఉన్న రింగ్ ఎవరు తొడిగారని అడిగారు ఓ నెటిజెన్. ఈ ప్రశ్నకు ఎవరు ఇవ్వలేదు, తానే కొనుక్కున్నా అంటూ క్లారిటీ ఇచ్చారు. ఈ కామెంట్ వైరల్ కావటంతో ప్రస్తుతానికి తాను సింగిల్‌గానే ఉన్నానని భాగ్యశ్రీ క్లారిటీ ఇచ్చారంటున్నారు ఇండస్ట్రీ జనాలు.

# సెగలు పుట్టిస్తున్న హన్సిక..

దేశ ముదురు సినిమాతో యూత్ ఫేవరెట్ క్రష్ అయిపోయిన బ్యూటీ హన్సిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఒకప్పుడు వరస సినిమాలతో సందడి చేసిన ఈ బ్యూటీ ప్రస్తుతం బుల్లితెరపై పలు షోలలో జడ్జిగా చేస్తూ తన అభిమానులను ఎంర్టెన్ చేస్తుంది. ఈ క్రమంలోనే ఈ అమ్మడు, అదిరిపోయే లుక్ లో తమ అభిమానులకు గ్లామర్ ట్రీట్ ఇచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి. అందాల ముద్దుగుమ్మ హన్సిక గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఒకప్పుడు వరస సినిమాలతో యూత్ ను మాయ చేసింది ఈ చిన్నది. చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చి పలు సినిమాల్లో నటించి అందరిచేత మన్ననలు పొందింది. బాలీవుడ్ లో హృతిక్ రోషన్ సినిమాలో తన నటన, గ్లామర్ తో అందరినీ ఆకట్టుకుంది. తర్వాత అల్లు అర్జున్ నటించిన దేశముదురు సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీలో ఈ అమ్మడు అందానికి ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారనే చెప్పాలి. దేశ ముదురు సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా అవకాశాలు క్యూ కట్టాయి. వరసగా సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అతి తక్కువ సమయంలోనే తన నటనతో, అందంతో క్రేజీ బ్యూటీగా మంచి ఫేమ్ సంపాదించుకుంది. తెలుగులోనే కాకుండా, తమిళం, హిందీ, కన్నడ వంటి భాషల్లో నటించి మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది. తర్వాత కొన్ని రోజుల పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చిన ఈ చిన్నది మళ్లీ బుల్లితెరపై కనిపించి సందడి చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు గోల్డ్ కలర్ డ్రెస్ లో తన హాట్ అందాలతో కుర్రకారును మాయ చేస్తుంది. స్టైలిష్ లుక్ లో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.





# అదే నా బలం

తొలి సినిమాకే బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ సరసన చాన్స్ కొట్టేసిన హాట్ బ్యూటీ సయీ మంజ్రేకర్. 'దబంగ్ 3'తో బాలీవుడ్‌కు పరిచయమైన సయీ, 'మేజర్' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. వరుస అవకాశాలు అందుకుంటున్న సయీకి ఇప్పటి వరకు సరైన హిట్ పడలేదు. ప్రముఖ నటుడు మహేష్ మంజ్రేకర్ కూతురైన ఈమె ఇప్పుడు దక్షిణాదిపై దృష్టిపెట్టింది. ఇటీవల 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమాతో మరోసారి తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈ ముంబయి ముద్దుగుమ్మ పంచుకున్న కబుర్లు.. మరాఠీ సినిమాలు నా కెరీర్‌కు పునాదిగా పనిచేశాయి. 'ఆప్లా మానూస్' లాంటి సినిమాల్లో నటించడం వల్ల నటనలో మెలకువలు నేర్చుకున్నాను. ఆ అనుభవం ఇతర భాషల్లో నటించడానికి ఉపయోగపడింది.

తెలుగు, హిందీ, మరాఠీ ఇలా బహుభాషా చిత్రాల్లో నటించడం వల్ల.. డైలాగ్ డెలివరీలో పర్‌ఫెక్షన్ సాధించగలిగాను. అదే నా బలంగా మారింది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాను. నా షూటింగ్ అప్‌డేట్స్, పర్సనల్ మూమెంట్స్ అందులో షేర్ చేస్తుంటాను. అభిమానుల కామెంట్స్‌కు రిప్లై ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. వారి ఆదరణ వల్లే కెరీర్‌లో రాణించగలుగుతున్నా! మరిన్ని విభిన్నమైన పాత్రలతో అందరినీ అలరించాలనే లక్ష్యంతో ఉన్నా!

ఫొటోగ్రఫీ అంటే ఇష్టం. నచ్చిన ప్రతి ఫ్రేమ్‌నూ కెమెరాలో బంధించడానికి ప్రయత్నిస్తా. ఫిట్‌నెస్‌పై ఫోకస్ చేస్తాను. యోగా, వర్కవుట్లకు ఎక్కువ సమయం కేటాయిస్తాను. ఖాళీ సమయంలో పుస్తకాలు చదవడం, కొత్త ప్రదేశాలను సందర్శించడం నా హాబీ. పనీర్ టిక్కా, బిర్యానీ అంటే ఇష్టం. అమ్మానాన్న ఇద్దరూ ఇండస్ట్రీలో ఉండటంతో ఎప్పుడూ ఇంట్లో సినిమాల గురించి చర్చలు జరుగుతూ ఉండేవి. దాంతో చిన్నప్పటి నుంచే నాకు సినిమాల పట్ల ఆసక్తి ఏర్పడింది. కానీ, 'దబంగ్ 3'తో నటనపై ఇష్టం మొదలైంది. దీపికా పదుగొణె, సల్మాన్ ఖాన్ అంటే చాలా ఇష్టం. వాళ్ల స్క్రీన్ ప్రెజెన్స్, పర్సనాలిటీ బాగా నచ్చుతుంది. 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమా నా కెరీర్‌లో ఒక మైలురాయి. ఈ సినిమా ద్వారా చాలా విషయాలు తెలుసుకున్నా. మంచి అవకాశాలు అందుకుంటున్నా. ఈ చిత్రం కోసం డ్యాన్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. ఎప్పటికప్పుడు సీన్స్ రిహార్సల్స్ చేసేదాన్ని. చిన్నప్పటి నుంచే డ్యాన్స్ అంటే ఇష్టం. శాస్త్రీయ నృత్యం సాధన చేశాను. వెస్ట్రన్‌లోనూ శిక్షణ తీసుకున్నా. డ్యాన్స్ రావడం నా కెరీర్‌కు ప్లస్ అయింది. 'దబంగ్ 3'లో 'మున్నీ బద్‌నామ్..' పాటలో నా డ్యాన్స్ అందరూ మెచ్చుకున్నారు. నేను గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాను. మా అమ్మ మేధా నా బెస్ట్ ఫ్రెండ్. ఏ విషయమైనా అమ్మతో షేర్ చేసుకుంటాను. సినిమాల్లోకి రాకముందు మాడలింగ్ చేశాను.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com